News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :164 | ఖమ్మం | బుధవారం, జూలై 22, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం

- యథావిధిగా సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు: భారత్
- పాక్ ఉగ్రవాదానికి స్వస్తి పలకాల్సిందే
- అప్పటి వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేస్తాం
- మరోసారి స్పష్టం చేసిన భారత్

# ప్రతి నెలా తనిఖీ చేస్తా

- నెలలో ఒకరోజు సైట్‌లోనే బస చేస్తా
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించిన సీఎం
- పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని స్పష్టీకరణ



హైదరాబాద్
హకీంపేటలోని ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సొంత నియోజకవర్గం కొడంగల్ చేరుకున్న ముఖ్యమంత్రి, దుద్యాల మండలం హకీంపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. 248 ఎకరాల్లో చేపడుతున్న మెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాల వివరాలు 2లో..



## రాజకీయ నాటకాలు వద్దు

- కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య
- బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి



- ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన
- విద్యార్థుల గొంతును అణచివేయడాన్ని సమర్థించను
- శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని వ్యాఖ్య
- సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని హితవు
- ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉంటుందని వెల్లడి
- నిరసనలు హద్దులు దాటొద్దు


## బ్రిటన్‌లో నూతన శకం

- తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్
- నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు
- కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు



# ఢిల్లీలో ఉద్రిక్తత

- ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..
- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్



## మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

- విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా
- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్

# విద్యార్థుల వెంటే ప్రభుత్వం

- నీట్ పేపర్ లీక్ దోషులపై కఠిన చర్యలు
- ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం
- మంగళ్ మిలన్' పేరుతో ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ భేటీ
- నీట్ పేపర్ లీక్ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ప్రధాని సూచన






## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం ఆధార్ తప్పనిసరి కాదు

- ఓటర్ల జాబితా సవరణ: ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇతర గుర్తింపు పత్రాలతో నమోదు చేసుకునేందుకు అవకాశం

# వచ్చే నెల నుంచి మళ్లీ ఉపాధి పనులు

- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం!
- ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు
- రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయం
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు జలసిరి కార్యక్రమం ఏర్పాటు



హైదరాబాద్
ఉపాధి హామీ పథకం జీ రాంజీలో భాగంగా వర్షాకాలంలో రెండు నెలలు పాటు పనులకు విరామం ఇచ్చారు. ఎందుకంటే వ్యవసాయ సీజన్‌లో కూలీలు అందుబాటులో ఉండేందుకు దీనిని నిలిపి వేయాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. అయితే ఈసారి ఎల్?నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనుంది. నిజానికి రాష్ట్రంలో వర్షాకాలం సీజన్ ఎప్పటిలాగే ఉంటే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జీరాంజీ పథకాన్ని నిలిపి వేయాల్సి ఉండేది. కానీ ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం సాగు విస్తీర్ణంలో 45 శాతమే రైతులు పంటలు వేయగలిగారు. అయితే వచ్చే అక్టోబర్ వరకు ఎల్?నినో పరిస్థితుల వల్ల వర్షాలు తగ్గుముఖం పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వానాకాలంలో వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆ ప్రభావం యాసంగి మీద ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీరాంజీకి రెండు నెలల విరామం అమలు చేయటం కష్టమని అధికారులు గుర్తించారు. దీంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి వివరాలు 2లో..

# రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం
# మరింత పెరిగే అవకాశం



ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. మూడు రోజుల క్రితం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తూర్పు కోస్తా తీరానికి సమీపంలో సగటు సముద్ర మట్టానికి 5 నుంచి 7 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. సాధారణంగా వర్షాకాలంలో ఇవి ఏర్పడిన సమయంలో దగ్గరలోని ప్రాంతాల్లో మేఘాలు అధికంగా ఏర్పడతాయి. గత మూడు రోజుల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురిశాయి. మరి కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లాలో 12 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా వర్షం కురిసింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణలో గత రెండు రోజుల్లో విస్తారంగా వానలు కురిశాయి. దక్షిణ, మధ్య తెలంగాణలోని జిల్లాల్లో తేలికపాటి నుంచి సాధారణ వర్షపాతం 2 నుంచి 4 సెంటీమీటర్ల వరకు నమోదయ్యాయి. మేఘాలు ఇదే తరహాలో కొనసాగుతాయి.

ఇటీవల ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం ద్రోణిగా ఏర్పడింది. అది తెలంగాణ మీదుగా ఈశాన్య అరేబియా సముద్రం వైపుగా ప్రయాణిస్తోంది. ఈరోజు కూడా ద్రోణి కొనసాగుతోంది. ఇది రాష్ట్రం నుంచి కాస్త పక్కకు జరిగి మధ్యప్రదేశ్? మీదుగా కొనసాగుతోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం కనిపించే అవకాశం ఉంది. మధ్య తెలంగాణ, హైదరాబాద్ ప్రాంతంలో మేఘాలు కమ్ముకుంటాయి. అనేక చోట్ల తేలిక పాటి వర్షాలు, కొన్ని చోట్ల సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. బుధవారం నాటికి ఈ ద్రోణి ప్రభావం తగ్గుముఖం పడుతుంది. ఉత్తర తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మూడోరోజు నుంచి ద్రోణి ప్రభావం పూర్తిగా తగ్గిపోయి, క్లౌడీనెస్? తగ్గుముఖం పడుతుంది. ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ ద్రోణి ఏర్పడక ముందు (జూన్? 1 నుంచి జులై 19) మనకు 33 శాతం లోటు ఉండేది. అయితే ఈ మూడు రోజులు కురిసిన వర్షాలతో ఈ లోటు 8 శాతం తగ్గింది. ప్రస్తుతం మనకు 25 శాతం లోటుంది. అయితే అనేక జిల్లాల్లో ఇంకా 55 శాతం లోటులో ఉన్న జిల్లాలు కూడా ఉన్నాయి. నైరుతి రుతుపవనాల సమయంలో ఇలాంటి ద్రోణులు ఏర్పడినప్పుడే వర్షాలు కురుస్తాయి. క్లౌడీనెస్? ఏర్పడుతుంది. అక్కడక్కడ వర్షాలు కురుస్తాయి. ద్రోణి, అల్పపీడనం, వాయుగుండం ఏర్పడినప్పుడు కనీసం 3 రోజుల వరకు వానలు కురుస్తాయి. అయితే గతంలో ఇవి ఏర్పడిన సమయంలో ఇంకా ఎక్కువ సమయం వర్షాలు కురిశాయి. అయితే ఇప్పుడు మాత్రం కొన్ని జిల్లాలకే ఈ భారీ వర్షాలు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ వాతావరణ కేంద్రాల ప్రకారం ఎల్?నినో ప్రభావంతో రానున్న రెండు మూడు నెలల్లో దీని ప్రభావం పెరిగే అవకాశం ఉంది. ఐఎండీ మిడ్?టైం రివ్యూ మరో పదిరోజుల్లో పూర్తి కానుంది. దీనిలో భాగంగా ఓ నివేదిక వెల్లడించనున్నాం. ఈ నెలాఖరు నాటికి గత రెండు నెలలుగా లోటు వర్షపాతం ఎంత, రానున్న నెలల్లో పరిస్థితి ఏవిధంగా రూపాంతరం చెందుతుంది వంటి వివరాలు నివేదికలో పొందుపరుస్తాం.

# రోడ్డు ప్రమాదంలో మరణిస్తే
# రూ.2 లక్షలు, గాయాలకు రూ.50,000



తెలంగాణలో రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలు అత్యంత ఆందోళనకరంగా మారాయి. ప్రతి రోజూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు కారణమైన వారిని గుర్తించడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు, కేంద్ర ప్రభుత్వం 2022లో హిట్? అండ్? రన్? పరిహార పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మరణాలకు రూ.2 లక్షలు, గాయాలకు రూ.50,000 పరిహారం అందిస్తారు. ఈ నిధులు నేరుగా బాధితుల కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. అయితే, క్షేత్రస్థాయిలో ఈ పథకం సమర్థవంతంగా అమలు కావడం లేదు. ఫలితంగా రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

### ఇలా దరఖాస్తు చేసుకోవాలి

రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులు తమ జిల్లా కలెక్టరేట్‌లో దరఖాస్తు సమర్పించాలి. అప్లికేషన్?తోపాటు వ్యక్తిగత వివరాలు, ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం, గాయాల తీవ్రత, అలాగే ఎఫ్ఐఆర్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాల కాపీలను జత చేయాలి. మరణం సంభవించినట్లయితే, కుటుంబ సభ్యులు తమ బ్యాంక్ ఖాతా వివరాలు, మరణ ధృవీకరణ పత్రం, పోస్ట్‌మార్టం నివేదికను పోలీసు, రెవెన్యూ అధికారులకు సమర్పించాలి. గాయపడిన వారు కూడా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

### పోలీసు నివేదిక అత్యంత కీలకం

గుర్తుతెలియని వాహనాల వల్ల జరిగే 'హిట్ అండ్ రన్' ప్రమాదాలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తారు. వాహనాన్ని గుర్తించలేమని పోలీసులు నివేదిక సమర్పిస్తే, బాధితులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులవుతారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌తో పాటు సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రెవెన్యూ డివిజనల్ అధికారికి (=ఐూ) సమర్పిస్తారు. ఆర్డీవో దరఖాస్తును పరిశీలించి, తుది నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తారు. పోలీసు నివేదిక అందిన 15 రోజుల్లోనే కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఈ పథకంపై సరైన అవగాహన లేకపోవడం కారణంగా అనేక మంది ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

### ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిందే

రోడ్డు ప్రమాదాలను కేవలం పోలీసుల తనిఖీలతోనే పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదు. ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించాలి. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం, కేవలం ఒకరి కర్తవ్యమే కాదు. వాహనాన్ని పార్కింగ్? చేసే సమయంలో రిఫ్లెక్టర్‌లు, హెచ్చరిక బోర్డులు తప్పనిసరిగా ఉపయోగించాలి. అలసటగా అనిపిస్తే సురక్షిత స్థలంలోనే ఆగాలి. అలాగే వేగ పరిమితులను కచ్చితంగా పాటించాలి.

### సురక్షిత ప్రయాణం కోసం జాగ్రత్తలు :

రాత్రివేళల్లో హైబీమ్‌ను సరిగ్గా ఉపయోగించడం.
ముందున్న వాహనానికి తగినంత దూరంలో ప్రయాణం చేయాలి.
మద్యం తాగి వాహనాలు నడపరాదు.
రాత్రి వేళల్లో అతివేగంతో వాహనాలు నడపకూడదు.
సెల్?ఫోన్?, తోటి ప్రయాణికులతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు.
సీట్‌బెల్ట్ ధరించడం వంటి నియమాలు తప్పనిసరిగా పాటించాలి. మరమ్మతులకు గురైన వాహనాలను రోడ్లపైనే వదిలేయకుండా వెంటనే పక్కకు తొలగించాలి. ముఖ్యంగా హైవేలపై పార్కింగ్ విషయంలో అత్యంత జాగ్రత్త అవసరం.

# రాష్ట్రంలో 24.59 లక్షల ఖాతాలు ఫ్రీజ్ అయ్యే ఛాన్స్

బ్యాంకింగ్ వ్యవస్థలో మోసాలను అరికట్టడం, నకిలీ ఖాతాలను గుర్తించడం, మనీలాండరింగ్ వంటి అక్రమ కార్యకలాపాలను నివారించడం కోసం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 'నో యువర్ కస్టమర్' (కేవైసీ) విధానాన్ని తప్పనిసరి చేసింది. ప్రతి ఖాతాదారుడి వ్యక్తిగత వివరాలు, చిరునామా, గుర్తింపు పత్రాలు ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రీ-కేవైసీ పూర్తి చేయని ఖాతాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఆర్బీఐ సూచనలు జారీ చేసింది.

### రీ-కేవైసీ చేయకపోతే ఏమవుతుందంటే?

బ్యాంకు నుంచి కేవైసీ నవీకరణకు సంబంధించిన సమాచారం వచ్చినప్పటికీ ఖాతాదారులు స్పందించకపోతే వారి ఖాతాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉంటుంది. మొదట కొన్ని లావాదేవీలను పరిమితం చేసి, అవసరమైతే పూర్తిగా ఖాతాను ఫ్రీజ్ చేసే చర్యలు తీసుకోవచ్చు. ఫ్రీజ్ అయిన ఖాతా ద్వారా నగదు ఉపసంహరణలు, డబ్బు బదిలీలు, ఇతర బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయే అవకాశం ఉంది. అందుకే బ్యాంకు నుంచి వచ్చే కేవైసీ సందేశాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించడం మంచిది.

ఖాతాలో జరిగే లావాదేవీల స్వభావాన్ని బట్టి బ్యాంకులు ఖాతాలను మూడు రకాలుగా వర్గీకరించాలని ఆర్బీఐ సూచించింది. ఒక్కోసారి రూ.50 వేలకుపైగా తరచుగా లావాదేవీలు జరిగే ఖాతాలను 'హై రిస్క్'గా గుర్తిస్తారు. వీరి కేవైసీ వివరాలను ప్రతి రెండేళ్లకోసారి తప్పనిసరిగా నవీకరించాలి. లావాదేవీలు మోస్తరు స్థాయిలో ఉండే ఖాతాలను 'మీడియం రిస్క్'గా పరిగణించి ఎనిమిదేళ్లకోసారి కేవైసీ చేయాలి. చాలా అరుదుగా లావాదేవీలు జరిగే ఖాతాలను 'లో రిస్క్'గా గుర్తించి ప్రతి పదేళ్లకోసారి రీ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా ఖాతాలపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని ఆర్బీఐ భావిస్తోంది. తెలంగాణలో భారీ సంఖ్యలో పెండింగ్ కేవైసీ ఖాతాలు : తెలంగాణలో 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మొత్తం 24,59,248 బ్యాంకు ఖాతాలు రీ-కేవైసీ పూర్తి చేయలేదు. వీటిలో 2,88,122 ఖాతాల్లో ఎలాంటి లావాదేవీలు జరగడం లేదని అధికారులు గుర్తించారు. ఒక ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులోనే దాదాపు 9.99 లక్షల ఖాతాలు, మరో పెద్ద బ్యాంకులో 4.13 లక్షల ఖాతాలు రీ-కేవైసీ కోసం పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ గణాంకాలు ఖాతాదారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. కేవైసీ తాజా సమాచారం అడిగినా ఇవ్వని వారి ఖాతాల ఫ్రీజింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. ఎప్పటికప్పుడు రీ-కేవైసీ, అవసరమైతే ఖాతాల ఫ్రీజింగ్ ప్రక్రియను సమీక్షిస్తున్నట్లు తెలిపింది.

### ఖాతాదారులు చేయాల్సిందేమిటంటే?

ఖాతాదారులు తమ ఆధార్, పాన్, చిరునామా రుజువు, ఫొటో వంటి అవసరమైన పత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించాలి. బ్యాంకు నుంచి కేవైసీకి సంబంధించిన ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ లేదా ఫోన్ కాల్ వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా సమీప శాఖను సంప్రదించడం మంచిది. ప్రస్తుతం అనేక బ్యాంకులు మొబైల్ యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, వీడియో కేవైసీ వంటి సౌకర్యాల ద్వారా కూడా రీ-కేవైసీని పూర్తి చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్ విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేవైసీ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ మాత్రమే కాదు, ఖాతాదారుల భద్రతకు కూడా కీలకమైన అంశం. సరైన సమయంలో రీ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా ఖాతా ఫ్రీజ్ వంటి ఇబ్బందులను నివారించవచ్చు. బ్యాంకు నుంచి వచ్చే సూచనలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించడం ద్వారా లావాదేవీలు అంతరాయం లేకుండా కొనసాగించడంతో పాటు ఆర్థిక భద్రతను కూడా కాపాడుకోవచ్చు.

## ప్రతి నెలా తనిఖీ చేస్తా

-మొదటిపేజీ తరువాయి

పురోగతిపై ఆరా తీశారు. పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ఎడ్యుకేషన్ హబ్‌లోని ప్రతి ప్రాజెక్టు పనుల పురోగతిపై నెలవారీగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పనులను ప్రతీనెలా తనిఖీ చేస్తానని, నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని సీఎం స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహించిన వారిని సస్పెండ్ చేసేందుకు సైతం వెనకాడబోనని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టుల కింద భూముల కోల్పోయిన రైతులకు వచ్చే వారంలోగా ప్లాట్లు ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

### భూ సేకరణ పూర్తి చేయాలి

మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సెప్టెంబర్ లోగా ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## రాజకీయ నాటకాలు వద్దు

కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అస్సాం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళ్లు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## వచ్చే నెల నుంచి మళ్లీ 'ఉపాధి' పనులు

-మొదటిపేజీ తరువాయి

జీ రాంజీలో 2 నెలల విరామం సాధ్యం కాదని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని భావిస్తోంది.

### రాష్ట్రవ్యాప్తంగా జలసిరి కార్యక్రమం

ఇదిలా ఉండగా ఎల్?నినోను ఎదుర్కొనేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం సిద్ధం అవుతోంది. దీంట్లో భాగంగా జల సంరక్షణ పనులు పెద్దఎత్తున చేపట్టాలని అనుకుంటుంది. దీంతో జీరాంజీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జలసిరి కార్యక్రమాన్ని చేపడుతోంది. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్ జలసిరి నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు.

### నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు

ఎల్‌నినో కారణంగా సంభవిస్తున్న పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. జీరాంజీ పథకం కింద నీటిసంరక్షణ, భూగర్భజలాల పెంపు, కరవు నివారణ, గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించనున్నారు. దీనికి సంబంధించిన కార్యచరణను ప్రభుత్వం సిద్ధం చేసింది. దీంట్లో భాగంగా మొత్తం 9.60 లక్షల ఇంకుడు గుంతలు, 5,000 బోర్?వెల్? రీఛార్జి నిర్మాణాలు, 5,000 ఊట కుంటల నిర్మాణాలు జరపనున్నారు. 25,000 సేద్యపు కుంటలను ఇప్పటికే మహిళా రైతుల కోసం మంజూరు చేశారు. దరఖాస్తులు వస్తే వాటిని కూడా మంజూరు చేయనున్నారు.

### అక్టోబర్ వరకు 4.5 కోట్ల పని దినాలు

జీరాంజీ పథకం జులై 1న ప్రారంభమైంది. కాగా తొలి దశలో భాగంగా అక్టోబరు వరకు 4.5 కోట్ల పనిదినాలను సృష్టించేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం ఈ పథకం కింద రోజుకు సుమారు 2.5 లక్షల మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలసిరి కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో నీటి సంరక్షణ పనులను పెద్దఎత్తున చేపట్టనున్నారు. రోజూ 5 లక్షల పనిదినాల ద్వారా ఉపాధి కల్పించేందుకు నిర్దేశించారు.

## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం ఆధార్ తప్పనిసరి కాదు




తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫామ్‌లు నింపడానికి ఆధార్ కార్డు తప్పనిసరి కాదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అయితే, దరఖాస్తు ఫారాలు నింపే సమయంలో ఆధార్ వివరాలు సమర్పించడం తప్పనిసరి అని కొందరు భావిస్తుండటంతో సీఈవో ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఆధార్ కార్డు లేని కారణంగా ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కును కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

ఆధార్ కార్డు అందుబాటులో లేని అర్హులైన పౌరులు, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు లేదా కొత్తగా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఓటరు జాబితాలో తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని కోరారు.

ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా, సుదర్శన్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎన్నికల అధికారులతో (డీఈఓలు) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వారాంతం నాటికి జిల్లాల్లో ఓటర్ల గణన ప్రక్రియ కనీసం 90 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన ఓటర్లను బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తిరిగి భౌతిక పత్రాలు కోరకూడదని, అలాగే ఆధార్ కార్డుల కోసం ఒత్తిడి చేయవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తుల సమర్పణలో ఓటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## రామకృష్ణాపురం 107 రైల్వే గేట్‌కు మోక్షం.. ఆర్‌ఓబీ నిర్మాణంపై కదిలిన రైల్వే శాఖ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, జూలై 21:**
చింతకాని మండలంలోని రామకృష్ణాపురం సమీపంలోని 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి ఎట్టకేలకు తొలి అడుగు పడింది. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన రైల్వే శాఖ ఉన్నతాధికారులు మంగళవారం గ్రామాన్ని సందర్శించి నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.
మండల తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులతో కలిసి రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్ మాట్లాడుతూ, ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణం కోసం భూములు కోల్పోయే రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.
ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కాకుండా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే సర్వే పనులు ప్రారంభించి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరిస్తే ఆర్ఓబీ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.
సమావేశంలో ఆర్ఐ ఏకవీర్, జీపీఓ మౌనిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి నల్లగట్ల మురళీకృష్ణ, గ్రామ పెద్దలు తిరుపతి గోవిందరావు, తూము అంజయ్య, వార్డు సభ్యుడు పిన్నెల్లి శ్రీనివాస్, కొక్కిరేణి సీతతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో 107 రైల్వే గేట్ వద్ద ఆర్ఓబీ నిర్మాణానికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు.గ్రామ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్ఓబీ నిర్మాణానికి అధికారుల హామీతో ఆశలు చిగురించాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ తొలిముద్ద కార్యక్రమం



**సి కే న్యూస్** బోథ్ గ్రామంలోని పోచమ్మ గల్లీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన "తొలిముద్ద కార్యక్రమం" ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి బోథ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి అన్నపూర్ణ మహేందర్ గారు మరియు మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీ మల్లెపూల సత్యనారాయణ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని, చిన్నారులకు తొలిముద్ద అందజేసి ఆశీర్వదించారు.
చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది టీచర్,ఆయా , వార్డ్ సభ్యులు. సోహెల్.. సాయికుమార్..మరియు అబ్రార్. కౌసర్. గిరీష్. షేమెందర్.గ్రామ పెద్దలు, తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.
"పోషకాహారం -- చిన్నారుల ఆరోగ్యానికి తొలి బాట"

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జిని ఖండించిన సీపీఎం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: సీపీఎం డిమాండ్
- ఏన్కూరులో నిరసన, ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం




**సి కే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 21 2026:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఖండిస్తూ సీపీఎం ఏన్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూరు ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఢిల్లీలో విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేపడుతుండగా వారిపై పోలీసులు కర్కశంగా వ్యవహరించి లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.
ఇటీవల జరిగిన నీట్ పరీక్షల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, గత 22 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌కు మద్దతుగా విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి అవలంబించిందని ఆరోపించారు. విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎన్‌ఏటీ (చీూ) సంస్థను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
అలాగే కేంద్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఇలాంటి ప్రజావ్యతిరేక, నిరంకుశ విధానాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తే సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సిద్ధాపూర్ లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 641 ను రద్దు చేయాలి

- రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పై పోరాడేందుకు సమాయత్తం.
- ఈ డంపింగ్ యార్డు ను వ్యతిరేకించే వారందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి.
- సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ.



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 21:**రంగారెడ్డి జిల్లా కొత్తూరు సిద్ధాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 641 జీవో ను రద్దు చేయాలని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై 02 వ తేదీ నాడు సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయటం కోసం 641 జీవో ను తీసుకువచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ.... ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు విడి విడిగా ఆందోళన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నాయి.. ఇలా ఈ అంశంపై విడి విడిగా కాకుండా ఐక్య పోరాటం కొరకు లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, అనంతరం అన్ని పార్టీలు , ప్రజా, కుల సంఘాలను కలుపుకుని ముందుకు వెళ్లాలని జరిగిన సమావేశంలో అందరి నిర్ణయం మేరకు " సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ" ని ఎన్నుకోవడం జరిగింది..
ఈ "సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ" మొదటి సమావేశం మంగళవారం నాడు షాద్ నగర్ దేవి గ్రాండ్ హోటల్ నందు చైర్మన్ రాంబాల్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమిటీ లో చిన్న మార్పులు చేస్తూ తీర్మానం చేశారు. అనంతరం ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం కోసం భవిష్యత్ కార్యాచరణ కోసం విస్తృతంగా చర్చించారు.. ముందుగా ఈ కమిటీ డంపింగ్ యార్డ్ వల్ల నష్ట పోతున్న గ్రామాలు మరియు మండలాల కమిటీలను ఏర్పాటు చేసుకుంటూ ప్రజలను ప్రత్యక్ష కార్యాచరణ కోసం సమాయత్తం చేయాలని తీర్మానం చేశారు.
ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ చైర్మన్ రాంబాల్ నాయక్ మాట్లాడుతూ...
ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో, కూరగాయల సాగుతో హైదరాబాద్ మహానగరానికి అన్నం పెట్టిన ఆ పల్లె సీమలు నేడు విష వాయువుల కోరల్లో చిక్కుకుంటాయి అని, స్వచ్ఛమైన గాలి, మంచినీటితో ప్రశాంతంగా సాగుతున్న జనజీవనం అస్తవ్యస్తం అవుతుందన్నారు.. ఈ డంపింగ్ యార్డు వల్ల ఒక సిద్ధాపూర్ గ్రామమే కాదు చుట్టు పక్కల సుమారు 30 కిలో మీటర్ల మేర అన్ని ప్రాంతాలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తీరని అన్యాయం తప్ప ఉపయోగం లేదన్నారు. కనుక ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.
ఈ సమావేశంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ సలహా దారులు వంగూరి గంగి రెడ్డి, అబ్దుల్ రబ్ జామి, వర్కింగ్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), కన్వీనర్ పినపాక ప్రభాకర్ (కార్మిక నేత), కో ఆర్డినేటర్లు తిరుమలయ్య (పౌర హక్కుల సంఘం), టీజీ శ్రీనివాస్ (టీయూ జేఏసీ), కో-చైర్మన్లు సత్యనారాయణ (బిఆర్ఎస్ ), మోహన్ సింగ్ (బీజేపీ) , బుద్దుల జంగయ్య (సీపీఐ), ఈశ్వర్ నాయక్ (సిపిఎం), పెంటనోళ్ల నరసింహ (ఎమ్మార్పీఎస్), బొజ్జ శ్రీనివాస్ రెడ్డి (సిద్ధాపూర్) , బాలస్వామి (సిద్ధాపూర్) , రజిత (ఖాజా గూడ తండా) , కో-కన్వీనర్లు అర్జున్న (టిపిఎఫ్) , రవీంద్రనాథ్ (పీఏసీ) , ప్రశాంత్, (బీసీ జన సేన), వి శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ) , పవన్ (ఏఐఎస్ఎఫ్ఐ) , సత్యనారాయణ (పీపీ జాక్ ) , వర ప్రసాద్ (బీసీ సేన) , బిత్యా నాయక్ (ఎల్ఎచ్పిఎస్) , మరియు శ్రీధరా చారి (సిద్ధాపూర్) తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాథోడ్ బాపురావు గారి సమక్షంలో టీఆర్ఎస్‌లో 70 మందికి పైగా కార్యకర్తల చేరిక

**సి కే న్యూస్** ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ మండలం కౌఠ (బి) గ్రామానికి చెందిన మహిళ కార్యకర్తలు 50 పురుషులు 20 మందికి పైగా కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారు వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ రాథోడ్ బాపురావు గారు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ు=ూ పార్టీ విస్తరణకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, భవిష్యత్తులో మరింత మంది నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన కార్యకర్తలు తమకు లభించిన




ఆహ్వానంపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సోనాల మండల కన్వీనర్ సదానందం దిటి మోహన్ పొంకంటి ఉషన్న బంద్రకాంటి లింగన్న దిటి పోతన్న సదానందం రాకేష్ పాలేపు గోపి పెద్దలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు జై కవితక్క జైజై కవితక్క

## ప్రమాదవశాత్తూ ఆటోపై నుండి పడి బాలుడు మృతి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** మల్దకల్ మండలం,పాల్వాయి గ్రామనికి చెందిన ఒక ఆటో మల్దకల్ పశువుల సంతకని బయలుదేరగా అదే గ్రామానికి (పాల్వాయి)చెందిన రంగముని అనే బాలుడు ఆటో పైన ఎక్కి కుర్చున్నాడు..కగా పెద్దపల్లి సమీపంలో ఆటో డ్రైవర్ బ్రేక్ తోక్కడంతో ఆటోపైన ఉన్న బాలుడు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు..ఘటన స్థలానికి మల్దకల్ పోలీసులు చేరుకుని బాలుడి మృతదేహన్ని పంచనామా నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్దకల్ ఎస్ శ్రీహరి తెలిపారు..

## కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీవిద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలి

- తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్ ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ) పనితీరుపై సమీక్ష నిర్వహించి అవసరమైన సంస్కరణలు చేపట్టాలి
- నీట్ పరీక్ష రద్దు కారణంగా ఆత్మహత్య చేసుకున్న ప్రతి విద్యార్థి కోటి రూపాయల సహాయం అందించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ



**సి కే న్యూస్ ప్రతినిధి** నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీ చార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ప్రజాస్వామ్య భారతదేశంలో మాయని మచ్చగా నిలిచిపోతుందని, దీనికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశ యువతకు విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు
ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే నీట్ పేపర్ లీకేజీ బాధితులకు న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, కేంద్ర మంత్రి మండలి నుండి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని భర్త రఫ్ చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(చీూ) పనితీరుపై సమీక్ష నిర్వహించి అవసరమైన సంస్కరణలు చేపట్టాలని, విద్యార్థుల భవిష్యత్తు, ప్రతిభ,కష్టానికి రక్షణ కల్పించేలా పరీక్ష వ్యవస్థను బలోపేతం చేయాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని సాంకేతిక భద్రతను పెంచాలని, పేపర్ లీకేజీలను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు
తక్షణమే విద్యార్థులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని, సోనం వాంగ్చుక్ ని పోలీసుల ఆధీనంలో నుంచి విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా




**జూలై 21 సీ కే న్యూస్ చేగుంట :** చేగుంట మండలంలోని గాంధీ స్టార్చ్ వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు వేడుకలను చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ సమక్షంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,టీపిసిసి జనరల్ సెక్రటరీ శంబూల శ్రీకాంత్ గౌడ్,నాయకులు కేక్ కట్ చేసి ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఖర్గే మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్ రావు,మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్యా యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 21.**యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో భువనగిరి నుండి టేకులసోమారం వయా నమాత్‌పల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నమాత్‌పల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బస్సు సర్వీసు ఏర్పాటు కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.
అనంతరం టేకులసోమారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.
నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభంతో విద్యార్థులు సకాలంలో పాఠశాలకు చేరుకునే అవకాశం కలిగిందని, గ్రామ ప్రజలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్సును నడిపి ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భువనగిరి నుండి టేకులసోమారం వరకు బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మమేకమయ్యారు.
ఈ నూతన బస్సు సర్వీసు ద్వారా మార్గమధ్యంలోని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సకాలంలో రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.
ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు,=ుజ ణవీ సురేష్,ఉపాధ్యాయులు, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డి కాలువ నీటి విడుదల ప్రారంభం.

**పాల్గొన్న ప్రభుత్వ విప్పు వేముల వీరేశం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో రైతుల చిరకాల కల సాకారం.. ధర్మారెడ్డిపల్లి కాలువలో సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారులి

భువనగిరి నియోజకవర్గ రైతాంగం చిరకాలంగా ఎదురుచూస్తున్న శుభ ఘడియ ఆవిష్కృతమైంది. వలిగొండ మండలంలోని సంగెం–ధర్మారెడ్డిపల్లి కాలువలో ప్రభుత్వ విప్ ఽ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు,భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు కలిసి సాగునీటిని విడుదల చేశారు.

ఈ సందర్భంగా కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, దాదాపు రూ.125 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 16 నెలల్లోనే సగానికి పైగా పూర్తి చేసి, రైతులకు సాగునీటిని అందించే స్థాయికి తీసుకువచ్చిందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం వేగం తీసుకొచ్చి రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని అన్నారు.

ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేసి, రైతులకు శాశ్వతంగా సాగునీటిని అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలువ పూర్తయిన అనంతరం వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయ ఉత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ విప్ ఽ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

ధర్మారెడ్డిపల్లి కాలువలో నీటి విడుదలతో ఈ ప్రాంత రైతుల చిరకాల నిరీక్షణకు తెరపడిందని, కాలువ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాకిటి అనంతరెడ్డి గరిసె రవి నూతి రమేష్ బత్తిని సహదేవ్ పోలేపాక జానకి రాములు రేఖల ప్రభాకర్ జక్క జంగారెడ్డి బద్దం సంజీవరెడ్డి సురకంటి వెంకటరెడ్డి కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ సంగం సర్పంచ్ లింగస్వామి నీరజ రెడ్డి పులి పలుపుల రాములు గౌడ్ ఏర్పుల వెంకటేశం నరేందర్ రెడ్డి మహిపాల్ వలిగొండ మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, ఇరిగేషన్ జుజు, ఙజు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.3.29 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన అంబటి, నారగాని



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా 10 మంది లబ్ధిదారులకు నాగులవంచ గ్రామంలో..లిమత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నారగని రాంబాయి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కంభం వీరభద్రం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ. 3.29 లక్షల చెక్కులను మంగళవారం పంపిణీ చేసారు. రూ.3లక్షల 29వేల 500 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కన్నేటి శ్రీను (రూ.15,000), బైరు సైదేశ్వరరావు (రూ.9,500), వేశాల సీతారాములు (రూ.1,10,000), ఎర్రిబోయిన ప్రవళిక (రూ.30,000), యలగందుల సౌజన్య (రూ.22,500), యల్లంపల్లి నాగేశ్వరరావు (రూ.30,000), కటిక వెంకటేశ్వర్లు (రూ.19,000), కంచర్ల చరణ్ తేజ (రూ.34,000), కర్రి ధనలక్ష్మి (రూ.23,500), అమర్లపూడి లలిత (రూ.36,000)లకు అందజేశారు.

ఈ సందర్భంగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఆర్థిక వెసులుబాటు కలిపిస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండగా నిలుస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ాావీజ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, నాగులవంచ శ్రీ కోదండ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గువ్వల వీరదాస్, చిట్టిపోగు నరేష్, కంభం సునీత, కాసాని బాలకుమార్, అన్నేపోగు రవి, గురిజాల జయకుమార్, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చా మంగయ్య, శిరసాని బాబు, జోనల్ ఇన్‌చార్జిలు ఆలస్యం బసవయ్య, ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనగాని శ్రీను, నెల్లూరి రమేష్, ఆలస్యం రమేష్, అంబాల వెంకన్న, గంట బాబు, భూక్యా లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, గంధం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**చింతలపాలెం సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్** గుగులోతు మండలం పరిధిలో ఉన్న ఎర్రకుంటతండా గ్రామంలో బంజారా మొదటి పండుగ అయిన శీతల పండుగను గ్రామస్తులు గ్రామ పెద్దల సహకారంతో అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు ఈ సంవత్సరము ఇప్పటివరకు వర్షాలు లేనందున గ్రామ దేవతకు మరియు బొడ్రాయి తల్లికి జలాభిషేకం చేసి గ్రామ దేవతలకు గ్రామ యువతులు జల బిందెలతో ప్రదక్షిణలు చేసి ఈ సంవత్సరం వర్షాలు కురవాలని నీటి అభిషేకాలు చేశారు గ్రామంలో పాడిపంటలు బాగా పండాలని పశుసంపద మెరుగు కావాలని పెండ్లి కానీ యువతులకు పెళ్లిళ్లు కావాలని గ్రామ యువకులకు ఉద్యోగాలు రావాలని శీతల భవాని తల్లికి ప్రత్యేక పూజలు చేశారు తదనంతరం ప్రతి గ్రామం ఇంటి నుండి తీసుకెళ్లిన గుగ్గిళ్ళను ప్రసాదంగా పంచి గుడ్ల దాటుడు చేసి గ్రామంలో ఉన్న ఆవు గొడ్లపై చల్లి ఎటువంటి అనారోగ్యాలు రాకుండా ఉండాలని పూజలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సామాజిక సేవాకర్త మండల నిరుద్యోగ జేఏసీ నాయకుడు ధరావత్ నరసింహ గ్రామ కార్బరీ గుగులోతు గనియా గ్రామ నాయక్ భూక్య సైదా గ్రామ వార్డ్ నెంబర్లు నాగరాజు కోటేశ్వరరావు గ్రామ పెద్దలు సుక్కు బాబి సర్దార్ నాగరాజు శంకర్ యూత్ అధ్యక్షుడు శివరాం తదితరులు పాల్గొన్నారు

# కొల్చారం సత్యసాయి రైస్ మిల్లు పై విజిలెన్స్ దాడులు



**మండల కేంద్రంలోని సత్యసాయి ఆగ్రో ఇండస్ట్రీస్ పై సోమవారం పౌరసరఫరాల శాఖ ప్రత్యేక విజిలెన్స్ అధికారుల బృందం నిర్వహించిన తనిఖీల్లో 2025–26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం నిల్వల్లో భారీ తేడాలు వెలుగులోకి వచ్చాయి.**

**సి కే న్యూస్ కొల్చారం నర్సాపూర్ :**మెదక్ జిల్లాకొల్చారంమండల కేంద్రంలోని సత్యసాయి ఆగ్రో ఇండస్ట్రీస్ పై సోమవారం పౌరసరఫరాల శాఖ ప్రత్యేక విజిలెన్స్ అధికారుల బృందం నిర్వహించిన తనిఖీల్లో 2025––26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం నిల్వల్లో భారీ తేడాలు వెలుగులోకి వచ్చాయి. 2025––26 ఖరీఫ్ సీజన్‌లో సత్యసాయి ఆగ్రో ఇండస్ట్రీస్‌కు సీఎంఆర్ కింద ప్రభుత్వం 7,720.520 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించింది. ఈ ధాన్యానికి సంబంధించి సీఎంఆర్‌లో భాగంగా 5,172.000 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి సరఫరా చేయాల్సి ఉంది. కాగా, ఇప్పటివరకు 2,207.000 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీఎంఆర్ మార్కెటింగ్ ద్వారా ప్రభుత్వానికి సరఫరా చేశారు. సీఎంఆర్ కింద సరఫరా చేసిన బియ్యం నిల్వలను మినహాయిస్తే, మిల్లులో ఇంకా 4,426.490 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ ఉండాల్సి ఉండగా, తనిఖీల సమయంలో కేవలం 1,396.536 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో 3,029.960 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు గల్లంతైనట్లు తనిఖీల్లో వెల్లడైంది. ఈ నేపథ్యంలో విజిలెన్స్ పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లు యాజమాన్యం పై ఈసీ చట్టం––1955, సెక్షన్ 6(ఏ) కింద కేసునమోదు చేసి, మిల్లును సీజ్ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద తెలిపారు.

2022––23 రబీ సీజన్ నుంచి 2025––26 యాసంగి సీజన్ వరకు ధాన్యం నిల్వలపై విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపడితే మరింత పెద్ద కుంభకోణం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థికడ విద్యుత్ శాఖ, మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు తో విడుదలైన సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీకి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు జోనల్ ఇన్‌చార్జిలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఆర్థిక సాయం అందినందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా అమర్లపూడి లలితకు రూ.36,000, కర్రి ధనలక్ష్మికి రూ.23,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జోనల్ ఇన్‌చార్జిలు బందెల నాగార్జున, ఇనుకుల నాగసూరారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, వార్డ్ సభ్యులు గంట నాగేశ్వరావు, భూక్యా లక్ష్మా తదితరులు, పాలుగోన్నారు.ం

# అంబటి ప్రభాకర్ సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

**మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 21** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అంబటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబటి ప్రభాకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "పార్టీకి అంబటి ప్రభాకర్ గారు అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్ఠానం వారికి ఈ బాధ్యతలను అప్పగించింది. వారి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, సీనియర్ నాయకులకు అంబటి ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబటి ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కలెక్టర్‌కు వినతిపత్రం


**కలెక్టర్ బిజీ షెడ్యూల్ కారణంగా మరింత సుదీర్ఘంగా చర్చించేందుకు బుధవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం**



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 21 :**సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును నిరసిస్తూ మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డితో పాటు ఉమ్మడి కొత్తూరు, నందిగామ మండలాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యావరణం దెబ్బతింటాయని, ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. కలెక్టర్ బిజీ షెడ్యూల్ కారణంగా, ఈ అంశంపై మరింత సుదీర్ఘంగా చర్చించేందుకు బుధవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం కానున్నారు. ప్రతిపాద డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న జేఏసీకి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారికి జేఏసీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, నాయకులు జండాగూడెం సుదర్శన్ గౌడ్, ఆగిర్ రవికుమార్ గుప్తా, మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని మద్దతు తెలిపారు.

# పొలంపల్లి సర్పంచ్ రాజ్యలక్ష్మి, కిహైకోర్టు ఊరట





[ 3304 ]

HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
MONDAY, THE TWENTIETH DAY OF JULY
TWO THOUSAND AND TWENTY SIX
:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE NAMAVARAPU RAJESHWAR RAO
I.A.No. 1 OF 2026
IN
WP NO: 22945 OF 2026

Between

Smt. Kondi Rajya Laxmi, W/o. Kondi Swamy

Petitioner

AND

1. The State of Telangana,, Rep. by its Principal Secretary, Panchayath Raj Department, Secretariat, Hyderabad, Telangana State.
2. The Panchayath Raj Department, Rep. by its Commissioner, Government of Telangana, Secretariat, Hyderabad, Telangana State.
3. The District Collector,, Panchayat Wing, Medak District, Telangana.
4. The Additional Collector, (local bodies) Medak District, Telangana.
5. The District Panchayath Officer (DPO), Medak District, Telangana

**జులై 21 (సీ కే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా కలెక్టర్ పొలంపల్లి సర్పంచ్ ను పదవి నుంచి తొలగించారు వివరాల ప్రకారం, చేగుంట మండలం పొలంపల్లి గ్రామా సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మినీ, మెదక్ జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు, సర్పంచ్ రాజ లక్ష్మి, హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్టే ఇవ్వడంతో సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి నీ యదావిధిగా విధులో కొనసాగించాలని కోర్టు ఆదేశించినట్లు అడ్వకేట్ నరేష్ తెలిపారు, తనను సస్పెండ్ చేస్తూ జారీ చేసిన, ఆమె హైకోర్టును ఆశ్రయించగా విచార అనంతరం, విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది, సర్పంచ్ మాట్లాడుతూ, నాపై దృశ ప్రచారాలు చేసిన, హైకోర్టు తీర్పు తో న్యాయమే గెలిచిందని వారు అన్నారు,

మరొకసారి గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

# టైముకు రాని ప్రభుత్వ ఉద్యోగులు




- మధ్యాహ్నం .. కావొస్తోంది అధికారి ఎక్కడ..?
- ఉద్యోగాలు చేస్తున్నారా?
- లేక జమీందారులా..?
- ఫరూక్ నగర్ ప్రభుత్వ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పరిస్థితి

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 21 :**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రభుత్వ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మధ్యాహ్నం కావస్తున్న అధికారి ఇంకా పత్తాకులేడు.

ఇటీవల ఫరూక్ నగర్ సబ్ రిజిస్టర్ అధికారి శ్రీనివాస్ అనారోగ్యంతో సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇన్చార్జిగా షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వికాస్ రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్ప చెప్పారు. అయితే సీనియర్ అసిస్టెంట్ వికాస్ రెడ్డి ఇప్పటివరకు రాకపోవడంతో పలువురు ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకొని మధ్యాహ్నం 12 గంటల వరకు ఉద్యోగానికి రాకపోవడం ఏమిటంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకుని సమయానుకూలంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునేవారు ఇతర పనులపై వెళ్లిపోవాలనుకునేవారు ఈ సార్ కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం 10:30 గంటలకు మొదటి స్లాట్ రిజిస్ట్రేషన్ జరగాలి వికాస్ రెడ్డి మాత్రం నుండి 11 : 45 వరకు కార్యాలయానికి చేరుకోలేదు.. ఇప్పుడే దర్జాగా వచ్చి 12 గంటలకు ఆయన మొదటి స్లాట్ స్టార్ట్ చేస్తారు.. వీళ్లు అధికారుల లేక జమీందారుల అర్థం కావడం లేదని ప్రజలు గునుగుతున్నారు.

## నా కూతురిని నాకు అప్పగించండి.....

- కారేపల్లి పోలీసులు పట్టించుకోవడం లేదు....
- న్యాయం చేయాలని వేడుకున్న తల్లి గుగులోత్ సుజాత




**సి కే న్యూస్ ఖమ్మం..**మే 31 నుండి తన కూతురు కనిపించడం లేదని, పోలీసులకు పిర్యాదు చేసినా ఇంతవరకూ ఆచూకీ తెలుసుకోలేదని, వెంటనే న్యాయం చేయాలని తల్లి గుగులోత్ సుజాత వేడుకుంది. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... గతంలో ఒక సారి బాణోత్ ముఖేష్ అనే యువకుడు తన పాపను తీసుకెళ్తే వెతుకులాడి తీసుకొచ్చామని తెలిపింది. మళ్ళీ తన పాపకు మాయ మాటలు చెప్పి తీసుకెళ్లాడని, ఇంతవరకూ ఆచూకీ లేదని పేర్కొంది. ముఖేష్ మాత్రం ఉరిలోనే ఉన్నాడని, మేము ఎక్కడ వెతికినా పాప ఆచూకీ తెలియడం లేదని, ఈ విషయంపై కారేపల్లి పోలీసుకులకు పిర్యాదు చేశామని తెలిపింది. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నామని, పట్టించుకోవడం లేదని తెలిపింది. పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని పాప ను తమకప్పగించాలని వేడుకుంది. ఈ సమావేశంలో బాణోత్ మల్సూర్, బాణోత్ సరోజ పాల్గొన్నారు.

## కీ.శే,డాక్టర్ లక్ష్మన్న జ్ఞాపకార్థం మొదటివర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం.



**సి కెన్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 21.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని చిరంజీవి హాస్పిటల్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు డాక్టర్ లక్ష్మన్న మొదటి వర్ధంతి సందర్భంగా టేకులసోమవారం గ్రామంలో మానస వికలాంగుల ఆశ్రమంలో ఎడవల్లి అనిల్ , ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎంతోమంది కి వైద్య సేవలు అందించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బలరాం (ఎంబిబిఎస్) మరియు ల్యాబ్ టెక్నీషియన్ బత్తిని వెంకటేశం గౌడ్, పోలేపాక రాజేష్, వేములనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ తొలి మంగళవారం శాఖంబారి దేవిగా వాసవి మాత దర్శనం

- ప్రత్యేక పూజల్లో భక్తుల వెల్లువ మహిళల భక్తి శ్రద్ధ



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 22:**షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆషాఢ మాసం తొలి మంగళవారం సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘం షాద్నగర్ ఆధ్వర్యంలో అమ్మవారిని శాఖంబారి దేవి అవతారంలో అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వాసు పంతులు వేదమంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా శాఖంబారి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన వాసవి మాతను దర్శించుకునేందుకు మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి పూలు, పండ్లు, కూరగాయలతో విశేష అలంకరణ చేయడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. భక్తులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి కుటుంబాల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కోసం ప్రార్థనలు చేశారు.

పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు గబ్బుల శ్రీలత, ప్రధాన కార్యదర్శులు మలిపెద్ది శ్రీదేవి, రాచమల్ల గీత, కోశాధికారి ఆగిరు ఉమాదేవి కమిటీ కార్యవర్గం ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## రామకృష్ణాపురం రైల్వే గేట్‌కు మోక్షం.. ఆర్వోబి నిర్మాణంపై ముందడుగు

### ఎంపీ వద్దిరాజు చొరవకు దక్కిన ఫలితం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం రామకృష్ణాపురం సమీపంలోని 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. దానికి తోడు గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందన లభించింది. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులతో కలిసి రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్వోబి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ అంశం.. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆమోదం తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్ మాట్లాడుతూ.. ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణం కోసం భూములు కోల్పోయే రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే సర్వే పనులు ప్రారంభించి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరిస్తే ఆర్ఓబీ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**ఎంపీ వద్దిరాజు కృషి..**

రామకృష్ణాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం గ్రామస్తులంతా ఏడాది క్రితం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు రవిచంద్ర స్పందించి ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా రామకృష్ణాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకత గురించి మంత్రికి వివరించారు. ఆ మేరకు కొద్ది రోజులకే రైల్వే మంత్రి స్పందించి ఎంపీ రవిచంద్ర కు లేఖ రాశారు. బ్రిడ్జి నిర్మాణ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, దీనిపై తొందరలో సముచిత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తూ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. ఆ మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిత్వ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం గ్రామస్తులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.







## జోగులాంబ గద్వాల్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ...




**సి కెన్యూస్ :** గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ.. సేవాభావంతో ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలం: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

స్టేషన్ పరిశుభ్రత, రికార్డులు, సిబ్బంది కిట్, క్రైమ్ వాహనాల తనిఖీ.. నూతన కాంపౌండ్ వాల్, పార్కింగ్ షెడ్ ప్రారంభం

నాణ్యమైన దర్యాప్తు, కమ్యూనిటీ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తో నేరాల నియంత్రణకు ఎస్పీ దిశానిర్దేశం

వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీసుల సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి, పార్కింగ్ షెడ్, న్యూ కాంపౌండ్ వాల్ లను ఇనాగ్రేషన్ చేయడశీతో పాటు, మెన్ యూనిఫామ్ టర్న్ ఔట్, కిట్ ఆర్టికల్స్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐ. పి. ఎస్., గారు తనిఖీ చేశారు. పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా, అది ప్రజల పట్ల ఉన్న బాధ్యత, సేవా భావం, మరియు చట్ట పరిరక్షణ అధికారాల సమన్వయంతో కూడిన పవిత్రమైన సేవ అని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారెక్స్, స్టేషన్ రికార్డుల మెయింటెనెన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ.. కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. రిసెప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. స్టేషన్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్, హిస్టరీ షీటర్లను చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డులో నమోదు చేయాలన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉండే వారి షీట్స్ ను సంబంధిత ప్రాంతాలలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ లకు పంపాలని తెలిపారు.

అలాగే పాపిలోన్ డివైస్ ను వినియోగించి అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను చెక్ చేస్తూ.. పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపు, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన ఎస్.సి.ఎచ్. పార్ట్ 1 -- 5, జనరల్ డైరీ, ఎఫ్.ఐ.ఆర్. ఇండెక్స్, ఆల్ఫాబీటికల్ ఇండెక్స్, డ్యూటీ రోస్టర్, విస్టింగ్ నోట్ బుక్స్, రౌడీ, సస్పెక్ట్ షీట్స్, గన్ లైసెన్స్ రిజిస్టర్, ఎల్.ఎల్.ఐ., గవర్నమెంట్ ప్రాపర్టీ రిజిస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, మొదలగున్నవి చెక్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్సై కి సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు.

బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డయల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయి. ఇట్టి అప్లికేషన్ల పై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉపయోగపడుతుందన్నారు.

సిబ్బంది తో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ..... పోలీసు ఉద్యోగం కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా, అది ప్రజల పట్ల ఉన్న బాధ్యత, సేవా భావం, మరియు చట్ట పరిరక్షణ అధికారాల సమన్వయంతో కూడిన పవిత్రమైన సేవ అని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రతి చర్య ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ఉండాలని, సేవాభావం మరియు నిజాయితీతో విధులు నిర్వర్తించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని సూచించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించి నప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకు రావచ్చు అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చేయాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటెనెన్స్, సిబ్బంది పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ గారు, డిఎస్పీ గారు మొక్కలు నాటారు.

## ఇల్లందు--బొమ్మనపల్లి మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ ఎత్తివేత .

**రేపటి ఉదయం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 21,**

ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యలోని లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి (ఎన్‌హెచ్-930పి)పై ఉన్న ఓవర్ బ్రిడ్జికి చేపట్టిన మరమ్మతు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో అమలులో ఉన్న ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలను రేపు ఉదయం అనగా 22.07.2026, 08:00 గంటల నుండి ఎత్తివేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు.

రేపు ఉదయం నుంచి వాహనాలు యథావిధిగా ఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచిక బోర్డులు మరియు ట్రాఫిక్ పోలీసుల సూచనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతో మరమ్మతు పనులు సజావుగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా మరమత్తు పనులను పూర్తి చేయడంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత అధికారులను, ఇంజినీరింగ్ సిబ్బందిని మరియు పోలీసు అధికారులను అభినందించారు.

# రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేయాలి...

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల (జులై 21) :** రహదారి ప్రమాదాలతో ఏటా ఎంతో మంది మృత్యువాత పడుతూ, క్షతగాత్రులుగా మారుతున్నారని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలపై మంగళవారం హైదరాబాద్ నుంచి బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రహదారుల భద్రతకు తమ వంతుగా కృషి చేస్తుందని, ఆయా జిల్లాల పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు వారికి సహకరించాలన్నారు. రవాణా, పోలీస్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో కలిసి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలను ఎన్నుకోవాలన్నారు. జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు, హైవే సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కమిటీలతో కలిసి పని చేసేందుకు తరచూ సమావేశాలు నిర్వహించాలన్నారు.

ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు.



నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్ సేఫ్టీ కమిటీలు ఇప్పటివరకు రహదారి భద్రతపై నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగారు. హైవేలపై పెట్రోలింగ్ వాహనాల సేవలు, బ్లాక్ స్పాట్ల వద్ద తీసుకుంటున్న జాగ్రత్తలపై మాట్లాడారు. హైవే స్థలాలను ఆక్రమించి ఏర్పాటు చేసిన డాబాలు, ఇతర నిర్మాణాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. హైవేల భద్రతకు సంబంధించి ఇదివరకు నిర్వహించిన కార్యక్రమాలు, సమావేశాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యాచరణ ప్రణాళికపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికలను సమర్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఇన్చార్జి ఏవో మంజుల, నేషనల్ హైవే రేసిడెంట్ ఇంజనీర్ బాలచందర్, రవాణా, ఆర్ అండ్ బి శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లకు అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన.

- 32 కి.మీ. మేర రహదారులు, భద్రత, లైటింగ్ పనుల పై సమగ్ర సమీక్ష.
- తొలి పావంచ వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్.. మార్గంలో 30 సహాయ కేంద్రాలు.
- నిఘా కోసం 18 డ్రోన్ కెమెరాలు..
- పిల్లలు, వృద్ధులకు తొలిసారి ఆర్ఎఫ్ఐడి ట్యాగింగ్.
- పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. ప్రజలు సహకరించాలని సీపీ విజ్ఞప్తి.

**సింహాచలం సి. కే న్యూస్ : జూలై 21:** ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న ప్రతిష్ఠాత్మక సింహాచలం గిరి ప్రదక్షిణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం ఆలయ ఈవో జల్లేపల్లి వెంకట రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, జాయింట్ కలెక్టర్లతో కూడిన ఉన్నతాధికారుల బృందం మొత్తం 32 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణ మార్గాన్ని క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పరిశీలించింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే తొలి పావంచ ప్రాంతంతో పాటు మార్గమంతటా రోడ్లు, విద్యుత్, పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్ ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, అండర్ గ్రౌండ్ కేబులింగ్ పనులను, ముఖ్యంగా గోపాలపట్నం ప్రాంతం లోని రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి మార్గాన్ని సున్నితంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో నడిచే భక్తుల కోసం మార్గమంతటా తగినంత లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. తొలి పావంచ వద్ద ప్రధాన కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను, మార్గంలో మరో 6 నుంచి 7 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

మార్గంలో 30 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, సుమారు 38 కీలక ప్రాంతాల్లో సీనియర్ అధికారులను విధుల్లో నియమిస్తున్నారు. పారిశుధ్య, తాగునీరు, వైద్య సిబ్బంది షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంటారు. గిరి ప్రదక్షిణ రోజుల్లో హెల్త్ సిటీ పరిధి లోని ఆసుపత్రులు అత్యవసర సేవలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని, సాధారణ వైద్య ప్రక్రియలను వాయిదా వేసుకోవాలని సూచించారు. భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 18 డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. చైన్ స్నాచింగ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక క్రైమ్ పార్టీలను రంగంలోకి దించారు. జనసందోహంలో పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేందుకు ఈసారి తొలిసారిగా ఆర్ఎఫ్ఐడి ట్యాగులు ఏర్పాటు చేయనున్నారు. విజయనగరం, అనకాపల్లి వైపుల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేస్తున్నారు. హనుమంతవాక నుంచి మద్దిలపాలెం వరకు పాత జాతీయ రహదారి మార్గాన్ని పూర్తిగా ట్రాఫిక్ ఫ్రీ జోన్ గా ఉంచుతారు. రద్దీ సమయాల్లో వాహనాలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి రావచ్చునని, దీని పై త్వరలోనే పూర్తిస్థాయి 'ట్రాఫిక్ అడ్వైజరీ' విడుదల చేస్తామని సీపీ తెలిపారు. అలాగే, జోడుగుళ్లపాలెం నుంచి అప్పుఘర్ బీచ్ రోడ్డులో ప్రయాణించే ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని ఆయా సంస్థలను కోరుతామన్నారు.

ఒక్క చిన్న అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా భక్తులందరూ ప్రశాంతంగా గిరి ప్రదక్షిణ నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆలయ ఈవో జల్లేపల్లి వెంకటరావు స్పష్టం చేశారు.



# పుష్పలీల దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి, సి. కే న్యూస్ :** రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఎనగందుల మురళి సతీమణి దివంగత ఎనగందుల పుష్పలీల దశదినకర్మ కార్యక్రమం మంగళవారం వారి స్వగ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని, పుష్పలీల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎనగందుల మురళి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కొండాపురం సర్పంచ్ కనుకుంట్ల మంజుల--అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండపురం మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన తిరుపతి రెడ్డి

**రాయపర్తి, (సి కే న్యూస్ ):** రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎనగందుల మురళి సతీమణి దశదిన కర్మ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. దివంగతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాజీ సర్పంచ్ ఎనగందుల మురళి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొని మనోధైర్యంతో ముందుకు సాగాలని వారికి ఓదార్పు పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ఉల్లెంగల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సాబ్ రిజిస్ట్రేషన్ సొంత భవన నిర్మాణానికి మోక్షం

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని కేటాయించిన ప్రభుత్వం
- ఫరూక్ నగర్ మరియు షాద్ నగర్ రెండు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ముప్పై ఐదు గుంటల భూమి కేటాయింపు
- సంవత్సరం గడువులో శాశ్వత భవనాల నిర్మాణం పూర్తి కావచ్చన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- కేటాయించిన స్థలాన్ని ఫరూక్ నగర్ తహసిల్దార్ ద్వారా స్థలాన్ని స్వాధీన పరచుకున్న సబ్ రిజిస్టర్ అధికారులు

**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 21:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని ఫరూక్ నగర్ మరియు షాద్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు సంబంధించి శాశ్వత భవనాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భావించిన ప్రభుత్వం ఎట్టకేలకు ప్రజల కష్టాలను తీర్చే దిశలో ముందడుగు వేసి షాద్ నగర్ పాత హైవే పక్కన గల పాత కోర్టు స్థలాన్ని సర్వే నెంబర్ 178 లో 35 గుంటల స్థలాన్ని ఫరూక్ నగర్ తహసిల్దార్ సమక్షంలో స్థానిక ఫరూక్ నగర్ ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ వికాస్ రెడ్డి మరియు షాద్ నగర్ సబ్ రిజిస్టర్ శేషగిరి లకు ఈ రోజు ఉదయం హద్దులు నిర్ణయించి స్థలాన్ని చూయించి వారికి స్వాధీన పరచడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు సంవత్సరం గడువు లోపల భవనాల నిర్మాణాలు పూర్తవుతాయి అన్న ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.



## షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. కమల**





**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 21:** షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫాకల్టీ ) నియామకాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. కమల తెలిపారు. కళాశాలలో ఇంగ్లీష్--2, తెలుగు--1, హిస్టరీ--1, జంతుశాస్త్రం--1, సెరికల్చర్--1, గణితశాస్త్రం--1, కంప్యూటర్ సైన్స్--1 విభాగాల్లో మొత్తం 8 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుందని తెలిపారు. అలాగే యూజీసీ నిబంధనల ప్రకారం నెట్, సెట్, స్లెట్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి, బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నియామక ప్రక్రియను యూజీసీ మార్గదర్శకాలు, ఉన్నత విద్యా కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలతో కూడిన దరఖాస్తులను జులై 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.


## నీట్ పేపర్ లీక్‌పై కేంద్రం జవాబుదారీతనం వహించాలి

- కేశంపేట మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి
- విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించిన విశాల
- విద్యార్థుల హక్కులు, పరీక్షల పారదర్శకత కోసం కాంగ్రెస్ పోరాటానికి మద్దతివ్వాలి

**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 21:** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలని, తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన పోలీసుల దౌర్జన్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎక్స్ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ చేపట్టిన ధర్నాకు ఆయన సంపూర్ణ సంఘీభావం తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశ యువతలో తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు.




న్యాయం కోసం గళం విప్పిన విద్యార్థులపై బలప్రయోగం చేయడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల గొంతును అణచివేయడం కాకుండా వారి ఆవేదనను ప్రభుత్వం వినాలని సూచించారు. దేశ యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల పక్షాన నిలబడుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల పారదర్శకత, జవాబుదారీతనం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటానికి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు, దేశ ప్రజలు అండగా నిలవాలని తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పిలుపునిచ్చారు.




# మూడో మ్యాచ్

రవితేజ వరుస ప్రాజెక్టులతో బిజీ. ప్రస్తుతం ఆయన సినిమాతో పాటు, దర్శకుడు వివేక్ ఆత్రేయతో చేయబోయే తదుపరి చిత్రంపై టాలీవుడ్‌లో ఇప్పటికే బజ్ నడుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజా ఆసక్తికర అప్‌డేట్ ఏంటంటే.. రవితేజ సరసన కథానాయికగా డింపుల్ హయాతి పేరు దాదాపు ఖరారైందట. ఇదే నిజమైతే, రవితేజ-డింపుల్ కాంబోలో ఇది మూడో సినిమా. వీరిద్దరూ గతంలో 'కిలాడీ', 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రాల్లో కలిసి నటించారు. ఒకే హీరోతో వరుసగా మూడోసారి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం హీరోయిన్‌కు దక్కడం అరుదైన విషయమే. అందుకే ఈ కాంబోపై అభిమానుల్లో, ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తి రెట్టింపైంది. వైవిధ్యమైన కథాంశాలు, స్క్రీన్‌ప్లే మ్యాజిక్‌తో గుర్తింపు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయ, ఈసారి రవితేజ కోసం డిఫరెంట్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో కథ సిద్ధం చేసినట్టు సమాచారం. హీరోయిన్ పాత్రకు గ్లామర్‌తో పాటు నటనకు కూడా ప్రాధాన్యం ఇచ్చేలా స్క్రిప్ట్ ఉందని టాక్. ఈ జోడీని వివేక్ తన స్టైల్‌లో ఎలా ప్రెజెంట్ చేయబోతున్నారనే క్యూరియాసిటీ అభిమానుల్లో నెలకొంది. చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది.

# "అన్నయ్య మాట"



అక్కినేని కుటుంబంతోపాటు అభిమానులంతా ప్రస్తుతం 'లెనిన్' చిత్ర విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. అఖిల్ హీరోగా నటించిన ఈ సినిమా విజయవంతం కావడంతో తాజాగా సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ అఖిల్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కథ మొదట విన్నప్పుడు తనకే భయం వేసిందని చెప్పారు. "లెనిన్ విజయం సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ కథను ఒప్పుకున్నప్పుడే అఖిల్ నా దృష్టిలో నిజమైన హీరో అయ్యాడు. ఇలాంటి పాత్ర పోషించాలంటే కనీసం 25 సినిమాల అనుభవం అవసరం. కానీ అఖిల్ ఈ కథను నమ్మి ధైర్యంగా ఒప్పుకున్నాడు. నిజ జీవితంలో అతని వ్యక్తిత్వానికీ, సినిమాలో పాత్రకూ పొంతనే లేదు. ఈ చిత్రం కోసం అతను పడిన కష్టాన్ని నేను స్వయంగా చూశాను. ఒక అన్నయ్యగా, అభిమానిగా అఖిల్‌ను చూస్తుంటే గర్వంగా ఉంది" అని అన్నారు. నాగార్జున గురించి మాట్లాడుతూ, "నాన్న ఇంట్లో ఎలా ఉంటారో నాకూ, అఖిల్‌కే తెలుసు. ఏదైనా సవాలుగా తీసుకుంటే ఎంతదూరమైనా వెళ్తారు. 'మనం', 'బంగార్రాజు' సినిమాల సమయంలో ఆయనలో ఆ తపన చూశాను, మళ్లీ ఇప్పుడు 'లెనిన' టైంలోనూ అదే చూశాను. ఈ కథ గురించి చెప్పినప్పుడు, లవ్‌స్టోరీలు ఎక్కువగా వస్తున్న ఈ కాలంలో ఇలాంటి కథను ప్రేక్షకులు ఆదరిస్తారా అని అడిగాను. దానికి ఆయన 'నేను చేసి చూపిస్తా' అన్నారు. ఆయనలో నాకు నచ్చే గుణం అదే ధైర్యం. ఆయనే నాకు స్ఫూర్తి" అని నాగచైతన్య తెలిపారు.




# "మనసాగదే"



యశ్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'టాక్సిక్'కు గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 26న పాన్ ఇండియా వ్యాప్తంగా విడుదల కానుంది. చిత్ర ప్రచారంలో భాగంగా 'మనసాగదే' అనే సరికొత్త పాటను చిత్ర బృందం తాజాగా విడుదల చేసింది. తనిష్ బాగ్చీ, అర్సాన్ నిజామి, ఫహీమ్ అబ్దుల్లా స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం అందించగా, సిద్ధార్థ్ బస్రూర్ గాత్రం ఇచ్చారు. యశ్‌తోపాటు నయనతార, కియారా అడ్వాణీ, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్‌లు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇంతమంది స్టార్ నటీమణులతో గీతూ మోహన్ దాస్ ఓ కొత్త రకమైన యాక్షన్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్టు తెలుస్తోంది.


# మంగ మనసు



రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ 'శ్రీనివాస మంగాపురం'తో టాలీవుడ్‌లో అడుగుపెట్టనున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణ ఘట్టమనేని హీరోగా తెరకెక్కిన చిత్రం జులై 30న విడుదల కానుంది. ఓ ఇంటర్వ్యూలో రషా పలు ముచ్చట్లు పంచుకున్నారు. తనకు తెలుగు భాషపై పట్టు లేకపోవడంతో మొదట్లో డైలాగులు చెప్పడం ఇబ్బందిగా అనిపించిందని, తన సమస్యను అర్థం చేసుకున్న అజయ్ కొన్ని సన్నివేశాలను హిందీలో వివరించేవారని తెలిపారు. భావోద్వేగాలు సహజంగా పలికేందుకు తగినంత సమయం ఇచ్చారని చెప్పారు. జయకృష్ణ గురించి మాట్లాడుతూ, బయటికి సైలెంట్‌గా కనిపించే అతను సెట్స్‌లో మాత్రం అల్లరి చేసేవాడని, షూటింగ్ మధ్యలో ఇద్దరూ బోర్డ్ గేమ్స్ ఆడేవారని, అతను ఎప్పుడూ చీటింగ్ చేసేవాడని నవ్వుతూ చెప్పారు. మోహన్ బాబుతో పనిచేయడం సరదాగా అనిపించిందని, తన తల్లితో ఆయన నటించిన రోజుల అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. తల్లి తనకు నటనపై ప్రత్యేక సూచనలు ఇవ్వకపోయినా, తెలుగు సినిమా షూటింగ్ సరదాగా సాగుతుందని, తెలుగు నేర్చుకోమని సలహా ఇచ్చారని చెప్పారు. తన తండ్రికి హైదరాబాద్‌లో స్థిరపడాలని చిరకాల కోరిక ఉందని, తను ఈ సినిమా చేయడం పట్ల ఆయన చాలా సంతోషించారని రషా వెల్లడించారు. చిత్రంలో తన పాత్ర పేరు 'మంగ' అని, నిజ జీవితంలో తను ఎలా ఉంటుందో ఈ పాత్ర కూడా దాదాపు అలాగే ఉంటుందని చెప్పారు. జీవీ ప్రకాశ్ సంగీతం అందించిన ఆరు పాటలు బాగున్నాయని, వాటిలో 'మంగ మంగ' పాట తనకు ఆల్ టైమ్ ఫేవరెట్ అని రషా తెలిపారు.

# డ్రాగన్ విలన్

వర్సటైల్ ఆర్టిస్ట్ ఎస్‌జే సూర్య పుట్టినరోజు సందర్భంగా, ఆయన నటిస్తున్న అత్యంత సీక్వెల్ 'సర్దార్-2' నుంచి చిత్ర బృందం పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించింది. కార్తీ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ స్పై థ్రిల్లర్‌లో ఎస్‌జే సూర్య ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. బ్లూ సూట్‌లో, వెనుక డ్రాగన్ ఎలిమెంట్ నేపథ్యంతో స్టైలిష్‌గా ఉన్న ఆయన లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సీక్వెల్‌ను ఎస్ లక్ష్మణ్‌కుమార్, ఈషాన్ సక్సేనా జాయింట్‌గా నిర్మిస్తున్నారు. సంగీతం సామ్ సీఎస్ అందిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల కానుంది. తాజా విలన్ లుక్ రివీల్‌తో కార్తీ, ఎస్‌జే సూర్య మధ్య జరగనున్న మైండ్ బ్లోయింగ్ క్లాష్‌పై ప్రేక్షకుల్లో మరింత ఉత్కంఠ నెలకొంది.




# "ఓజి బుల్లితెర ఎంట్రీ"

గత ఏడాది టాలీవుడ్ దగ్గర అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచిన చిత్రాల్లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన మాస్ యాక్షన్ డ్రామా "ఓజి" ఒకటి. భారీ అంచనాల నడుమ వచ్చిన ఈ చిత్రం సంచలన ఓపెనింగ్స్ సాధించి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. థియేటర్ల నుంచి తర్వాత ఈ సినిమా దిగ్గజ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా వచ్చేసింది. అనంతరం బుల్లితెర ఎంట్రీ కోసం అభిమానులంతా ఎదురు చూస్తుండగా, ఈ చిత్రం ఏ ఛానెల్‌లో వస్తుందనేది సస్పెన్స్‌గా మారింది. మధ్యలో స్టార్ మా, ఈటీవీ పేర్లతో పలు ఊహాగానాలు కూడా వినిపించాయి. కానీ ఇప్పుడు దీనిపై అధికారికంగా క్లారిటీ వచ్చింది. ఈ చిత్ర శాటిలైట్ హక్కులను ప్రముఖ ఛానెల్ ఈటీవీ సొంతం చేసుకుంది. అధికారిక ప్రోమో కట్‌ను కూడా విడుదల చేసిన మేకర్స్, త్వరలోనే ఓజి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానుందని ధృవీకరించారు. అయితే ఖచ్చితమైన టెలికాస్ట్ తేదీ మాత్రం ఇంకా ప్రకటించాల్సి ఉంది. థమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ పవన్ సరసన నటించారు. డీవీవీ ఎంటర్టైన్మెంట్ ఈ చిత్రాన్ని నిర్మించింది.

